RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 354 | బుధవారం 8 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# 120 నెలల విజయన్ పాలన కాలం వైఫల్యానికి ప్రతీక

## పినరయి విజయన్ వైదొలిగే సమయం ఆసన్నమైంది"

## యూడీఎఫ్ విజయం ఖాయం ఊమెన్ చాందీ తరహా పాలన అందిస్తాం"

## కోవలంలో రేవంత్ బాంబ్ స్పీచ్..

## పినరయిపై నిప్పులు..



కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సుడిగాలి రేంజ్‌లో సాగుతోంది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు కోవలంలో యూడీఎఫ్ అభ్యర్థి విన్సెంట్‌కు మద్దతుగా భారీ రోడ్‌షో నిర్వహించారు. వేల మంది ప్రజలు తరలివచ్చి రేవంత్‌ను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సంచలన ప్రసంగం కేరళ రాజకీయాలను మరింత హాట్ చేసింది. "కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయం సాధించింది.. దానిని మేం అభినందిస్తున్నాం. ఈ ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఊమెన్ చాందీలది. ఎక్కడైనా మంచి జరిగితే మేం అభినందిస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

వార్త 2లో



## బెంగాల్‌పై కన్నేస్తే పాక్ ఎన్ని ముక్కలవుతోందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్

కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు.'

2



## ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు.. జాగ్రత్త: సీపీ సజ్జనార్

ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగిపోతున్నాయని... ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు.

2



## లాకప్ డెత్ కేసులో పోలీసులకు మరణశిక్ష.. కమల్‌హాసన్ కీలక వ్యాఖ్యలు

2

తమిళనాడులో తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులో 9 మంది పోలీసులకు కోర్టు ఇటీవల మరణ శిక్ష విధించడంపై నటుడు కమల్ హాసన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

## అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### డీజీపీ శివధర్ రెడ్డి



అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) వెంకటాపురం మండల కేంద్రంలో అరీవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు.అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు.

2

## మళ్లీ అధికారంలోకి రావాలంటే.. సైనికుల్లా పని చేయాలి: టీపీసీసీ చీఫ్



తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.

2

## రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. సింగిల్ డిజిట్‌కే కాంగ్రెస్ పరిమితం

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు.



వార్త 2లో

## 140 లక్షల మంది ఇరానియన్లు ప్రాణత్యాగానికి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు

హోర్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తుండగా ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని కాపాడుకునేందుకు ఇరాన్ ప్రజలు ప్రాణత్యాగానికి కూడా సిద్ధంగా ఉన్నారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశం కోసం తాను సైతం ప్రాణత్యాగానికి సిద్ధమేనని అన్నారు.'ఇరాన్‌ను కాపాడుకునేందుకు ప్రాణత్యాగానికి సిద్ధమని ఇప్పటి వరకూ 140 లక్షల మందికి పైగా ఇరాన్ ప్రజలు ప్రకటించారు. నేను సైతం ఇరాన్ కోసం ప్రాణత్యాగానికి సిద్ధం' అని పెజిష్కియాన్ పేర్కొన్నారు.



వార్త 2లో

# బెంగాల్‌పై కన్నేస్తే పాక్ ఎన్ని ముక్కలవుతోందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్

బైరక్‌పుర్: అన్వేషనేత్రం ప్రతినిధి

కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు.'పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు ఇవ్వకుండా ఉండాల్సింది. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు ముక్కలైనప్పుడు ఆ పరిణామాలను వాళ్లు చవిచూశారు. ఈసారి కనుక బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ భగవంతుడికే తెలియాలి' అని రాజ్‌నాథ్ చురకలు వేశారు.భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అభిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకి పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు.. జాగ్రత్త: సీపీ సజ్జనార్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగిపోతున్నాయని... ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా ఈ అసత్య ప్రచారాల్లో పాల్గొంటున్నారని అన్నారు.ఈ ఫేక్ ప్రిడిక్షన్ ఛానెల్స్.. ముందుగా ఎన్‌రోల్ చేయించి, తర్వాత బెట్టింగ్ యాప్‌ల లింకులు పంపి మోసం చేస్తున్నాయని సజ్జనార్ అన్నారు. బెట్టింగ్ వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును అమాయకులు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఫేక్ ప్రిడిక్షన్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని సీపీ హెచ్చరించారు. ఫేక్ ప్రిడిక్షన్‌లు, బెట్టింగ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ తెలిపారు.ఇప్పటివరకు 494 పెయిడ్ యాడ్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బ్లాక్ చేశారని సీపీ చెప్పారు. సోషల్ మీడియాలో 129 ఫేక్ ప్రొఫైళ్లను తొలగించారన్నారు. బెట్టింగ్ యాప్‌లపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మోసపూరిత యాడ్స్ కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రజలను సీపీ కోరారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని లేదా ఎుఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# లాకప్ డెత్ కేసులో పోలీసులకు మరణశిక్ష.. కమల్‌హాసన్ కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్:అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడులో తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులో 9 మంది పోలీసులకు కోర్టు ఇటీవల మరణ శిక్ష విధించడంపై నటుడు కమల్‌హాసన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో దోషులకు శిక్ష పడటాన్ని తాను స్వాగతిస్తున్నానని అన్నారు. అయితే, వ్యక్తిగతంగా తాను మరణ శిక్షకు వ్యతిరేకమని చెప్పారు. 'వ్యక్తిగతంగా నేను మరణ శిక్షను వ్యతిరేకిస్తాను. దారుణమైన నేరాలు చేసిన వారికి యావజ్జీవ కఠిన కారాగార శిక్షలు విధించాలి' అని కమల్ అన్నారు.ప్రభుత్వ వ్యవస్థల్లో బాధ్యతాయుత వైఖరి పెరగాలని కూడా కమల్‌హాసన్ అభిప్రాయపడ్డారు. ఈ కేసుకు సంబంధించి అధికారుల చర్యల్లో అనేక లోపాలు ఉన్నాయని కమల్‌హాసన్ అన్నారు. తండ్రీకొడుకుల మృతదేహాలను పరిశీలించకుండానే ప్రభుత్వ వైద్యుడు ఒకరు సర్టిఫికేట్ జారీ చేశారని చెప్పారు. ఈ కేసులో నిజాలను దాచిపెట్టేందుకు ప్రయత్నించిన అధికారులనూ శిక్షించాలని అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అధికారం తమను కాపాడుతుందన్న భావనలో ఉండే వారు ఎంతటి ప్రముఖులైనా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని చెప్పారు. ప్రజలను కాపాడాల్సిన వారే ఇంతటి దారుణానికి ఒడిగట్టడం దారుణమని అన్నారు. దోషులు తమ కుటుంబసభ్యులనూ ఇబ్బందుల పాలు చేశారని అన్నారు. ఈ కేసులో న్యాయం కోసం మృతుల కుటుంబసభ్యులు చేసిన పోరాటం, సామాజిక కార్యకర్తలు చూపిన చొరవ, సీబీఐ అధికారుల నిబద్ధత ప్రశంసనీయమని కామెంట్ చేశారు.2020లో కొవిడ్ సమయంలో అనుమతించిన సమయానికి మించి షాపు తెరిచినందుకు అప్పట్లో పోలీసులు జయరాజ్, ఆయన తనయుడు బెనిక్స్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఆ తరువాత ఇద్దరినీ కస్టడీలో ఇష్టారీతిన కొట్టడంతో తీవ్రగాయాలపాలైన తండ్రీకొ డుకులు మరణించారు. ఈ కేసులో తాజాగా కోర్టు తొమ్మిది మంది పోలీసులకు మరణ శిక్ష విధించింది.

# అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు: డీజీపీ శివధర్ రెడ్డి

ములుగు,

అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) వెంకటాపురం మండల కేంద్రంలో అరీవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు.అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. 18 ఏళ్ల నుంచి 40 సంవత్సరాల వారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.అంతకుముందు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పామునూరు అటవీ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్, ఇంటలిజెన్స్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను డీజీపీ శివధర్ రెడ్డి, ఐబీ చీఫ్ సుమతి, ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం జరగాలని చెప్పుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల ఇక్కడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తీవ్రవాద ప్రాంతంలో ఇంత త్వరగా రోడ్లు వేయడం అభినందనీయమని అన్నారు. రోడ్లు వేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# 120 నెలల విజయన్ పాలన కాలం వైఫల్యానికి ప్రతీక

## పినరయి విజయన్ వైదొలిగే సమయం ఆసన్నమైంది”

## యూడీఎఫ్ విజయం ఖాయం

## ఊమెన్ చాందీ తరహా పాలన అందిస్తాం”

## కోవలంలో రేవంత్ బాంబ్ స్పీచ్..

## పినరయిపై నిప్పులు..

తిరువనంతపురం: అన్వేషనేత్రం ప్రతినిధి

కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సుడిగాలి రేంజ్‌లో



సాగుతోంది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు కోవలంలో యూడీఎఫ్ అభ్యర్థి విన్సెంట్‌కు మద్దతుగా భారీ రోడ్‌షో నిర్వహిం చారు. వేల మంది ప్రజలు తరలివచ్చి రేవంత్‌ను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సంచలన ప్రసంగం కేరళ రాజకీయాలను మరింత హాట్ చేసింది. “కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయం సాధించింది.. దానిని మేం అభినందిస్తున్నాం. ఈ ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఊమెన్ చాందీలది. ఎక్కడైనా మంచి జరిగితే మేం అభినందిస్తాం” అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే పినరయి విజయన్ పాలనను రేవంత్ తీవ్రంగా విమర్శించారు. “పినరయి విజయన్ హయాంలోని వైఫల్యాలను ఎత్తి చూపాను. 120 నెలల విజయన్ పాలన కాలం వైఫల్యానికి ప్రతీకగా నిలిచింది. పినరయి విజయన్ వైదొలిగే సమయం ఆసన్నమైంది” అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యూడీఎఫ్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. “మూడింట రెండొంతుల మెజారిటీతో మేం గెలవబోతున్నాం. ఊమెన్ చాందీ తరహా పాలన అందిస్తాం” అని ప్రకటించారు. కేరళ యువత వలసల సమస్యను కూడా ఆయన హైలైట్ చేశారు. “కేరళంలో సరైన అవకాశాలు లేకపోవడంతో యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారు. యువత వలస వెళ్లడంతో కేరళంలో వృద్ధులు.. చిన్నపిల్లలే కనిపిస్తున్నారు. ఇది దురదృష్టకరం. విద్యావంతులు.. నైపుణ్యం ఉన్న యువత విదేశాలకు వెళ్లడం సరికాదు. వాళ్లు ఇక్కడకు వచ్చి ఉపాధి పొందేలా చేస్తాం” అని హామీ ఇచ్చారు.

# మళ్లీ అధికారంలోకి రావాలంటే.. సైనికుల్లా పని చేయాలి: టీపీసీసీ చీఫ్

నాగర్ కర్నూల్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు.. నిధులు.. నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలను టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుకుంటూందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. సింగిల్ డిజిట్‌కే కాంగ్రెస్ పరిమితం: హరీశ్ రావు

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్లీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు.పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు.

# 140 లక్షల మంది ఇరానియన్లు ప్రాణత్యాగానికి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు

టెహ్రాన్: అన్వేషనేత్రం ప్రతినిధి

హోర్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తుండగా ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని కాపాడుకునేందుకు ఇరాన్ ప్రజలు ప్రాణత్యాగానికి కూడా సిద్ధంగా ఉన్నారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశం కోసం తాను సైతం ప్రాణత్యాగానికి సిద్ధమేనని అన్నారు.'ఇరాన్‌ను కాపాడుకునేందుకు ప్రాణత్యాగానికి సిద్ధమని ఇప్పటి వరకూ 140 లక్షల మందికి పైగా ఇరాన్ ప్రజలు ప్రకటించారు. నేను సైతం ఇరాన్ కోసం ప్రాణత్యాగానికి సిద్ధం' అని పెజిష్కియాన్ పేర్కొన్నారు.

మానవహారంగా ఏర్పడండి..హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లోని వంతెనలు, విద్యుత్ కేంద్రాలను నేలమట్టం చేస్తామని ట్రంప్ హెచ్చరికలతో ఇరాన్ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. అమెరికా దాడుల నుంచి విద్యుత్ కేంద్రాలను పరిరక్షించుకునేందుకు క్రీడాకారులు, విద్యార్థులు సహా యువత స్వచ్ఛందంగా విద్యుత్ కేంద్రాల వద్దకు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ర్యాలీగా రావాలని, మానవహారంగా ఏర్పడాలని ఆ దేశ క్రీడలు, యువజన శాఖ మంత్రి అలీ రెజా రహీమీ పిలుపునిచ్చారు. ఉజ్వల భవిష్యత్తు కోసం ఇరాన్ యువత మానవహారం పేరుతో ఈ కార్యక్రమం చేపట్టాలని ఒక వీడియో సందేశంలో ఆయన కోరారు. మంగళవారం రాత్రి 8 గంటల లోగా హోర్ముజ్‌ను తెరవకపోతే ఇక గడువు పొడిగింపులు ఉండవని, ఒక్క రాత్రిలోనే తన బలగాలు ఇరాన్‌ను తుడిచి పెట్టేయగలవని ట్రంప్ హెచ్చరించారు. ఈ క్రమంలో ప్రాణత్యాగానికి తనతో పాటు, 1.4 కోట్ల ప్రజానీకం సిద్ధంగా ఉన్నారంటూ పెజిష్కియాన్ ప్రకటించడంతో పరిస్థితి మరింత ఆందోళకరంగా మారింది.

# భారత ఆర్మీ చేతికి ఆత్మాహుతి డ్రోన్స్

ఇంటర్నెట్ డెస్క్:

ఆధునిక యుద్ధ తంత్రంలో డ్రోన్స్ కీలకంగా మారాయి. గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయికీ డ్రోన్స్ చేరుకున్నాయని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమ్ములపొదిలోకి మరో కీలక అస్త్రం వచ్చి చేరింది. శత్రుమూకలకు వెన్నులో వణుకు పుట్టించే ఆత్మాహుతి డ్రోన్స్‌ను (కామెకాజీ డ్రోన్స్) గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన ఇన్‌సైడ్ ఎఫ్‌పీవీ సంస్థ సైన్యానికి తాజాగా అప్పగించింది. వీటి కోసం రూ.10 కోట్లకు గతంలో ఆర్మీ ఒప్పందం కుదుర్చుకోగా తాజాగా వందల సంఖ్యలో ఈ డ్రోన్‌లను ఇన్‌సైడ్ ఎఫ్‌పీవీ డెలివరీ చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.గతేడాది డిసెంబర్‌లోనే ఈ ఒప్పందం కుదరగా అత్యవసర ప్రాతిపదికన నెలల వ్యవధిలోనే కంపెనీ ఈ డ్రోన్స్‌ను సరఫరా చేసింది. మైనస్ 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే కఠిన వాతావరణంలో కూడా పనిచేసేలా ఈ డ్రోన్స్‌ను డిజైన్ చేశామని సంస్థ వెల్లడించింది. యుద్ధ స్థలంలోని పరిస్థితులను రియల్‌టైమ్‌లో తెలుసుకునేందుకు ఉద్దేశించిన ఫస్ట్ పర్సన్ వ్యూ డ్రోన్స్ తయారీకి కూడా ఇన్‌సైడ్ ఎఫ్‌పీవీ పేరుగాంచింది.

## ఏమిటీ కామెకాజీ డ్రోన్స్

నిపుణులు చెప్పే దాని ప్రకారం, ఏఐ ఆధారిత గైడెన్స్ వ్యవస్థ ఉన్న ఈ డ్రోన్స్ 2.5 కిలోల వరకూ పేలుడు పదార్థాలను తీసుకెళ్లగలవు. 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ డ్రోన్స్ 10 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ధ్వంసం చేస్తాయి. సంప్రదాయక దళాలు చేరుకోలేని ప్రాంతాల్లో అత్యధిక రిస్క్ ఉన్న మిషన్స్ కోసం వీటిని వినియోగిస్తారు. శత్రుదేశంలోని లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంగా వేగంగా దాడి చేసేందుకు ఈ డ్రోన్స్‌ను ప్రధానంగా వినియోగిస్తారని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.



# గౌరవ దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి గారి రేపటి 8/4/2026 బుధవారం షెడ్యూల్.

1. ఉదయం 9:30 గంటలకు మదనపురం మండలం తిరుమలయ్య పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.



2. ఉదయం 10:30 గంటలకు మదనపురం మండల కేంద్రంలోని గవర్నమెంట్ హైస్కూల్ లో మండలంకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం మదనపురం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం మార్కెట్ యార్డులో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

3. మధ్యాహ్నం 12:00 గంటలకు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం లో పాల్గొంటారు.

4. మధ్యాహ్నం 12:30 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ గారు, స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధ్యక్షులు తదితర నాయకులతో కలిసి పాల్గొంటారు.

కావున ఇట్టి కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, చీూఖ×, ×చీూఖజ, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగలరు.

ఇట్టి కార్యక్రమంలో ప్రింట్ ు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనగలరని విజ్ఞప్తి.


కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా.
దేవరకద్ర నియోజకవర్గం.






దేవరకద్ర నియోజకవర్గం : మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి మహబూబ్ నగర్ విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ గారికి, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ. చల్లా వంశీచంద్ రెడ్డి గారికి, ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీ. సచిన్ సావంత్ గారికి భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అశేష కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమూహంతో ఘన స్వాగతం పలికిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి గారు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.లిప్రజలు పాల్గొన్నారు


కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
దేవరకద్ర నియోజకవర్గం.





ప్రకృతికి దగ్గరగా, మానసిక ఆందోళనకు దూరంగా ఉంటూ.. చక్కని ఆహార పద్ధతులు, వ్యాయమ అలావాట్లతో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తూ...

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు**












RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ — తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# సంక్షేమమేది?

**అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం వెలగబెడుతున్నా హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేరు. ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్థాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. 39**



**(ఎఫ్) రాజ్యాంగ అధికరణం ప్రకారం ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ పీడన, వెలివేతల నుంచి కాపాడటం ప్రభుత్వాల బాధ్యత. 46వ అధికరణం ప్రకారం అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది.**

రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కాయకష్టం చేసే వారికి రోజూ పనులు దొరక్కపోవడం, ఉంటుందో, ఊడుతుందో తెలీని ప్రైవేటు ఉద్యోగాలు, తగ్గిపోయిన వేతనాలు, పెరిగిన పని గంటలు, కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో, పేద, అణగారిన వర్గాలకు చెందిన నాలుగు లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ%ౌ% నర్సీపట్నంలోని ఓ బాలికల హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులకు ఒకే మరుగుదొడ్డి, ఒకటే బాత్రూమ్ ఉండటంసహా అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ పరిస్థితిపై చలించిపోయిన రాష్ట్ర హైకోర్టు విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకోబెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) గైడ్‌లైన్స్ ప్రకారం మౌలిక వసతులన్నీ ప్రభుత్వమే కల్పించాలంటూ గత జులైలో ప్రభుత్వాన్ని ఆదేశించింది. జిల్లా సీనియర్ అధికారులు నెలవారీగా తనిఖీలు చేయాలని, ఆ నివేదికలను తెప్పించుకోవాలని సిఎస్‌లను ఆదేశించింది. హైకోర్టు ఇంత ఆగ్రహం వ్యక్తం చేసినా%ౌ% పరిస్థితుల్లో ఏమాత్రం చలనం లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్‌ఓ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోకపోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా%ౌ% మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజసమేనా? కేరళలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరగడానికి అక్కడి ప్రభుత్వ విధానాలే కారణమని గుర్తించాలి. ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి.

## అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

### చైనా జిడిపి పెరగొచ్చు

### ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

### అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


### 50 శాతం సుంకాలు చాలా భారమే

### నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

**భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.**

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ — తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

## బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# వినతి పత్రం

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌరవ శ్రీమతి శ్రీ



కోవలక్ష్మి మేడం గారికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆదేశాల మేరకు ఈ రోజున వినతి పత్రం ఇవ్వడం జరిగిందికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దళితులకు అంబేద్కర్ అభయాసం కింద 12 లక్షల ఆర్థిక సహాయము అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి జీవో నంబర్ 58 59 హక్కు చట్టం కల్పిస్తూ పట్టాలు ఇస్తూ భూమిని అమ్ముకునే హక్కు కల్పించాలని అదేవిధంగా విద్యా రిజర్వేషన్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25% ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలని మరియు ఎస్సీ కార్పొరేషన్ నిధులు కార్పొరేషన్ శాఖకు 1500 కోట్ల కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని అదేవిధంగా భూహక్కులు దళితుల వద్ద నుండి లాక్కున్న అసైన్డ్ భూములను తిరిగి వారికి ఇవ్వాలని మరియు కార్మికు గుర్తింపు పరిశుద్ధ కార్మికులకు నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించి 20,000 కనీస వేతనం ఇవ్వాలని మరియు లీడ్ క్యాప్ పునరుద్ధరణ తోళ్ల పరిశ్రమలకు 1000 కోట్లు కేటాయించి చైర్మన్ నియమించి తొల పరిశ్రమలు ఏర్పాటు చేసి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని వినతి పత్రం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మెన ధర్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శనిగరపు మల్లేష్ మాదిగ మండల అధ్యక్షులు ఎగరపు విలాస్ మాదిగలు పాల్గొన్నారు.

# చెక్కులను ఇవ్వడం జరిగింది,



ఈరోజు పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్న గారి చేతుల మీదుగా అందచేయడం జరిగింది, మొత్తం 18 మంది లబ్ధిదారులకు 7,29,000 ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగింది,
ఈ కార్యక్రమంలో పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ యెపూరి శివనందం అన్న గారు, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్న గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయడం జరిగింది,

# బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత తుళ్ళ రవి గారిని అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు...

అన్వేషనేత్రం ప్రతినిధి

మహా నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 119వ జయంతి ఉత్సవాలు 2026 చెప్పండి సందర్భంగా దళిత సేవలో విశేష కృషి చేసినందుకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ తుళ్ళ రవి గారికి దళిత రత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా నేడు తుళ్ళ రవి గారు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారిని



మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతులమీదుగా దళిత రత్న అవార్డును స్వీకరించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు తుళ్ళ రవి గారిని శాలువాతో సత్కరించి, స్వీట్ తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దళితుల అభివృద్ధి కోసం తుళ్ళ రవి గారు చేస్తున్న



సేవలు అభినందనీయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమాజ సేవలో ఇదే విధంగా ముందుకు సాగుతూ దళితుల హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు గారు ఆకాంక్షించారు....ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు....









ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మన హాలియా పట్టణం లో మంగళవారం ఉదయం , లకు హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో శ్రీ తులసి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో 2ఖ రన్ నిర్వహించడం జరుగుతుంది. 2ఖ రన్ శ్రీ తులసి హాస్పిటల్ సాగర్ రోడ్ నుండి ప్రారంభం అయ్యింది. మున్సిపల్ ఆఫీస్ లో ఉదయం 9:00 గంటలకు లిఉచిత వైద్య శిబిరంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కొందురు జై వీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్స్ జనరల్ ఫిజీషియన్ గుండె మరియు డయాబిటిస్, ఎముకల స్పెషలిస్ట్ లు వచ్చారు.





ఉప్పల్ భగయత్ లో నిర్మాణం లో నిలిచిపోయిన గంగపుత్ర ఆత్మ గౌరవ భవనాన్ని పరిశీలించిన మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరీస్, తవిడ బోయిన గిరిబాబు (కంటెస్టెడ్ కార్పొరేటర్) రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గంగపుత్ర రాష్ట్ర వివిధ సంఘాల ముఖ్య నాయకులు.. గడప శ్రీహరి, అంబటి సుధాకర్, పూస బాలకిషన్, మెట్టు ధనరాజ్, చాట్ల సదానంద, మంగిలి పల్లి శంకర్, గాలి సత్యనారాయణ, పూస నర్సింహా, మళకు మహేందర్ , దీటి గణేష్, పబ్బు సత్యనారాయణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.




ఈరోజు వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో సీఎం రేవంత్ రెడ్డి గారికి వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో రోడ్ల అభివృద్ధికి ఆరు కోట్ల 20ఈ లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్స్ వార్డ్ మెంబర్ చేవెళ్ల బాలయ్య బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలలో సుమారు 1000 కోట్ల రూపాయలు ఉప్పల్ నియోజకవర్గానికి మంజూరు చేయడం జరిగిందన్నారు ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు నిధులు రాక పనులు జరుగక అయోమయ స్థితిలో ఉన్నారు అలాగే ఇట్టి అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి మంజూరు చేయించుకొచ్చిన మందముల పరమేశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ శ్రీనివాసచారి బిలకంటి యాదయ్య మల్లయ్య గొలుసు స్వామి అశోక్ కిషోర్ భాను భాస్కర్ సురేష్ కాసింగౌడ్ మల్లయ్య కొమురయ్య వెంకన్న గోవిందా ధనలక్ష్మి పావని పళ్ళ బాలయ్య సునీత శివ శ్రీకాంత్ రఘు అన్ని కాలనీల అధ్యక్షులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ గౌడ్ గారు.

అన్వేషనేత్రం ప్రతినిధి

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ గారు, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ. చల్లా వంశీచంద్ రెడ్డి గారు, ఏఐసిసి ఇన్చార్జ్ శ్రీ. సచిన్ సవంత్ గారు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ. యెన్నం. శ్రీనివాస్ రెడ్డి గారు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. ఓబేదుల్లా కొత్వాల్ గారు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ గారు తదితర నాయకులతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి గారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ గౌడ్ గారు, తదితర నాయకులకు ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు.ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు విభేదాలకు తావు లేకుండా అందరం ఐక్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.అనంతరం టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ గౌడ్ గారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసే దిశగా మనమంతా కలిసి పని చేద్దామని,








కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ గారు ప్రధాని అవుతారని, రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా ఏఐసీసీ స్పెషల్ ఇన్వైటి శ్రీ. చల్లా వంశీ చంద్ రెడ్డి గారు మరియు డీసీసీ అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయని అన్నారు, నూతన కార్యవర్గం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు.తదనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ. ఒబెదుల్లా కొత్వాల్ గారు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించిన టీపీసీసీ అధ్యక్షులు డీసీసీ అధ్యక్షులు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్,



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీ చైర్మన్లు, వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా. లిదేవరకద్ర నియోజకవర్గం

# ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కార్యక్రమం ఘనంగా జరిగింది



నకిరేకల్:-అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ నకిరేకల్ శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జన హృదయనేత శ్రీ వేముల వీరేశం గారికి ప్రభుత్వం విప్ గా నియమించిన సందర్భంగా ఈరోజు జిల్లా నాయకులు శ్రీ పూస బాలకిషన్ గారి ఆధ్వర్యంలో నకిరేకల్ శాసన సబ్యులు,ఢ ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారికి ఇంద్రపాలనగరం కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నకిరేకల్ ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే గారి నాయకత్వాని కొనియాడారు, ఇట్లు:- టీం పూస బాలకిషన్

# నకిరేకల్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం..









అన్వేషనేత్రం ప్రతినిధి

నకిరేకల్ మండలంలోని మంగళపల్లి, మర్రూర్, టేకుల గూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ :-- రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, సకాలంలో ధాన్యం కొనుగోలు చర్యలపై ఆయన హామీ ఇచ్చారు.

- రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
- రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు ఎలాంటి సమస్యలు ఉన్న నాదృష్టి కి తీసుక రావాలి

తీసుక వస్తే వెంటనే పరిష్కరిస్తా మీరు అదర్యపడవద్దు అని ప్రజల కు హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అధికారులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న కొమ్ము సోమన్న

హైదరాబాద్ రవీంద్ర భారతిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము సోమన్న మాదిగ తెలంగాణ ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు చేసిన సేవను గుర్తించి దళిత రత్న అవార్డు రవీంద్ర భారతిలో ఇవ్వడం జరిగింది. సందర్భంగా కొమ్ము సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆశీస్సులతో ఉత్సవాల కమిటీ వైస్ చైర్ పర్సన్ గంట సుదర్శన్ మాదిగ సూర్యాపేట జిల్లా నాయకులు మాదిగ కార్మిక విభాగ శాఖ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగసూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లాలో ఉన్న రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు



# ప్రజల పార్టీ కాంగ్రెస్

















నకిరేకల్ నియోజకవర్గం -;అన్వేషనేత్రం ప్రతినిధి

నార్కెట్ పల్లి మండల కేంద్రంలో మరియు తొండల్ వాయి,చిన్న తుమ్మల గూడెం,జువ్విగూడెం చిప్పలపల్లి,అక్కెనపల్లి, అమ్మన బోలు,గ్రామాలలో ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను ప్రారంభించిన తరువాత ప్రజలను ఉద్దేశించి గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజల పార్టీ కాంగ్రెస్ ప్రజల కోసం అనునిత్యం శ్రమించి పని చేస్తున్న ప్రజా అభివృద్ధి ప్రదాత మా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం టీమ్ పని చేస్తున్న మా క్యాబినేట్ మంత్రులు వారి అదేశాను పాటిస్తూ ప్రజలకు వారి అవసరాలు ఎలాంటివి ఉన్న వెంటనే పరిశీకారం చేస్తున్నాఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు వారితో పాటు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి గారు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గారు,ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు..







# యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ గారిని కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు



అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ మేడి పాపన్న మాదిగ గారి ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ కూరెల్ల రమేష్ మాదిగ గారి ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పిన మాటను అమలు పరచాలని కోరనైనది అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి జీవో నెంబర్ 58 59 హక్కు చట్టం కల్పిస్తూ, పట్టాలు ఇస్తూ, అమ్ముకునే హక్కును కల్పించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల కింద గుర్తించి 20000 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లీడ్ క్యాప్ పునరుద్ధరణ, తోళ్ల పరిశ్రమలను ఏర్పాటు చేసి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్కు 15 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసి ఎలాంటి ఆక్షేపంలేకుండా నేరుగా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు బ్యాంకు రుణం కల్పించాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25% ఉచిత విద్యను అమలు చేయాలని కోరారు. ఇట్టి అంశాలపై ఈరోజు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేయమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్లరమేష్, జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ కొంపల్లి వెంకట్, ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంటు బొట్ల అనిల్ మోత్కూరు మండల కన్వీనర్ కూరెళ్ళ సైదులు, అడ్డగూడూరు మండల అధ్యక్షులు ఇటికాల ఆంజనేయులు, కూరెళ్ళ ఉదయ్ కిరణ్, నత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లలకు చరవాణిల పంపిణి





తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రం లో ×జణూ –జణూా గారి ఆధ్వర్యంలో అంగన్వాడీ సూపర్ వైజర్లకు మరియు అంగన్వాడీ టీచర్లలకు చరవాణిల పంపిణి కార్యక్రమనికి ముఖ్య అతిధులు గా విచ్చేసి పలు సూచనలు పిల్లలను తమ స్వంత బిడ్డలుగా చూసుకోవాలి మీకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా మా కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటుంది అంతే కాకుండామా సీఎం రేవంత్ రెడ్డీ మా క్యాబినేట్ మంత్రులు ఆదేశాలు పాటిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని గురుతు చేస్తూ మొబైల్స్ పంపిణీ చేసినారు తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు

## కృతజ్ఞతలు

పాలకుర్తి నియోజకవర్గం అన్వేషనేత్రం ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో తమకు అవకాశం కల్పించినందుకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రెడ్డి గారిని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దంతలపల్లి రవి, జిల్లా కాంగ్రెస్ ఎక్సిక్యూటివ్ మెంబర్ సంకేపల్లి రవీందర్ రెడ్డి గార్లు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే గారి నాయకత్వానికి కష్టపడి పనిచేసి న్యాయం చేస్తామని వారు తెలిపారు..అంతే కాకుండా ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడే ఉన్నతమైన బావాలు కలిగిన మీ అత్త కోడలు మాకు దిక్సూచి మీరు ఏ పని అప్పగించిన కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తూ కాంగ్రెస్ ప్రజల కు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల అన్ని మతాల ప్రజలకు చేరేవరకు పని చేస్తా మని చెలియజేస్తున్నాం



## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక













తుంగతుర్తి నియోజకవర్గంఅన్వేషనేత్రం ప్రతినిధి


ఈరోజు నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం భైరవుని బండ గ్రామంలో పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ఆర్థికంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామాలు అభివృద్ధి చెందేందుకు ప్రజలు వారి తోడుపాటును అందిస్తున్న తరుణంలో ప్రజల అభివృద్ధి మరియు వారికి కావలిసిన సేవలను పెంపొందించే దిశగా ఆవిష్కృతమైన విది విధా నాలను సజీవంగా చూపుతుంది. అందరికి సంబంధించిన



అభివృద్ధి పనులకు మద్దతుగ ఉంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ మీరందరు అభివృద్ధి చేద్దాలని మా సీఎం రేవంత్ రెడ్డీ దృఢ శంకల్పం మా క్యాబినెట్ మంత్రులు మన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డీ మన నియోజకవర్గ అభివృద్ధి కి తోడుపాటు అంద్దిస్తున్నారు వారి అందరి ఆదేశాలకు పని చేస్తున్న ఇందు కోసం ప్రజలందరూ కృషి చేయాలని నాయకులను ప్రోత్సాహపరిచారు .ఈ కార్యక్రమంలో అనేకమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది.









# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్?ను కూడా మ్యాచ్?లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్?లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్? నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్ఇండియాకు మ్యాచ్?లు లేని సమయంలో లండన్?కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్?లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ అయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్? చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్?సైడర్? షో లో విరాట్?ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు?' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్? అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్? కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్?నా?' అని రివర్స్?లో నాగ్స్?ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్? ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి.

# చెన్నైపై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ ఫైర్

2026 ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా రెండు మ్యాచ్?ల్లో ఓడిపోవడాన్ని ఆ ఫ్రాంచైజీ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాజాగా పంజాబ్?తో మ్యాచ్ అనంతరం స్టేడియం బయటే జట్టు ఆట తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా వేలంలో భారీ ధర దక్కించుకున్న కార్తిక్ శర్మ రెండు మ్యాచ్?ల్లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. దీనిపై తాజాగా చెన్నై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ స్పందించాడు. కార్తిక్ శర్మతోపాటు ప్రశాంత్ వీర్?ను అధిక ధరకు కొనుగోలు చేశారని అన్నాడు. అలాగే మ్యాచ్?ల విషయంలో సీఎస్కే అనుసరిస్తున్న స్ట్రాటజీలపైన మండిపడ్డాడు. అసలు ఇలాంటి ఐడియాలు ఎవరిస్తున్నారో అంటూ ఫైర్ అయ్యాడు. ముఖ్యంగా కార్తిక్, ప్రశాంత్ వీర్?పై పెట్టిన భారీ పెట్టుబడి గురించి ప్రస్తావించాడు. ఈ మేరకు పంజాబ్?తో మ్యాచ్? అనంతరం తన యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడుతూ యువ ఆటగాళ్ల ఎంపికపై సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. 'అసలు కార్తిక్, ప్రశాంత్?ను తీసుకోవాలని చెన్నైకి ఎవరు సలహా ఇచ్చారో తెలియదు. వాళ్లు పరుగులు సాధిస్తే నేను కచ్చితంగా ఆశ్చర్యపోతాను. ఒకవేళ వాళ్లిద్దరూ రన్స్ చేసినా అవి అదృష్టం కొద్దీ వచ్చినవే అనుకుంటా. ఈ ఇద్దరూ మంచి ఆటతీరుతో, నాణ్యమైన షాట్లు ఆడాతారని నాకైతే నమ్మకం లేదు. నా లెక్క ప్రకారం ఈ ఇద్దరికీ భారీ ధర పెట్టారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా

CINEMA






# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



# పరశురాముడు. .రెండూ రణ్‌బీర్ కపూరే

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది.



# తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434